PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 17-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :44 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# కర్నూలు చేరుకున్న ప్రధాని మోడీ


## ఓర్వకల్లు విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఒకరోజు పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బరువు బాగా తగ్గిపోయావంటూ మంత్రి నారా లోకేశ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సరదా వ్యాఖ్యలు చేశారు. లోకేశ్‌తో మోదీ మాట్లాడుతూ గతసారి చూసినప్పటికంటే ఇప్పుడు చాలా బరువు తగ్గావు. త్వరలోనే మీ నాన్నలా తయారవుతావని వ్యాఖ్యానించారు. ఇక్కడి నుంచి మోదీ హెలికాప్టర్‌లో సున్నిపెంట చేరుకున్నారు. హెలికాప్టర్‌లో మోడీ వెంట సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. రోడ్డుమార్గంలో శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లారు. మధ్యాహ్నం శ్రీశైల మల్లన్న క్షేత్రంలో దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నన్నూరుకు చరుకున్నారు. రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ సభకు హాజరయ్యారు.

పేజి 2లో ▶



## కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో మోసం.. జర భద్రం: తెలంగాణ పోలీసు శాఖ




## వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా?: సీపీ సజ్జనార్




## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు.

పేజి 2లో ▶





**ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయిన సందర్భంగా ఈ ఉత్సవాలు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది.**

## డిసెంబరు 1 నుంచి 9వరకు ప్రజా పాలన-

## ప్రజా విజయోత్సవాలు

హైదరాబాద్: డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి సమావేశంలో నిర్ణయించారు.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశంలో తదుపరి కార్యాచరణపై చర్చ జరిగింది. సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై చర్చించారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. న్యాయ నిపుణుల అభిప్రాయాలతో రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించినట్టు సమాచారం.

## నా సమస్య పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు: మంత్రి కొండా సురేఖ




## అబూఝ్‌మాడ్..

### మావోల కంచుకోట కూలిన వేళ!




వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను రూపుమాపే లక్ష్యంతో కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోంది.

## అక్టోబర్ 18న తెలంగాణ బంద్ సక్సెస్ చేయండి..

## ఎమర్జెన్సీ సిరీస్ తప్పా..

### అందరి మద్దతు ఉంది..ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లకోసం అక్టోబర్18న జరిగే తెలంగాణ బంద్? విజయవంతం చేయాలన్నారు బీసీ జేఏసీ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య. బంద్ కేవలం ఏఒక్కరికోసమో కాదు.. బీసీలందరి కోసం.. బీసీలందరూ పాల్గొనాలి.. ఈ బంద్ దారి తప్పొద్దు.. ఒక్క ఎమర్జెన్ఈ సిరీస్ తప్ప అన్ని విభాగాలు బంద్ లో పాల్గొంటాయి. శాంతియుతంగా బంద్ చేయాలని ఆర్ కృష్ణయ్య కోరారు.



## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీ పిటిషన్‌పై విచారణ ముగించిన హైకోర్టు



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ ముగించింది.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.2.37 కోట్ల విలువైన బంగారం స్వాధీనం



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు భారీగా బంగారం స్వాధీనం చేసుకున్నారు. కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడిని తనిఖీ చేయగా.. 7 బంగారు కడ్డీలు బయటపడ్డాయి. 1.8 కిలోల బరువున్న బంగారు కడ్డీల విలువ రూ.2.37 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు పేర్కొన్నారు.

# సంపాదకీయం

## సనాతనమా సామాజిక న్యాయమా

భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై నిండు న్యాయస్థానంలో ఆయన విధి నిర్వహణలో ఉండగా జరిగిన బూటు దాడి అత్యంత ఆందోళనకరమైనది. దీని మీద దేశంలో ఆశించిన స్థాయిలో నిరసన వ్యక్తం కాలేదు. ముఖ్యంగా రాజ్యాంగ రక్షణ బాధ్యత గల ప్రభుత్వం నుంచి, పాలక పక్షం నుంచి తగిన స్థాయిలో ఖండన వెల్లడి కాలేదు. ఈ దాడి చేసిన లాయర్ రాకేశ్ కిశోర్ సనాతన ధర్మాన్ని ప్రస్తావించారు. దానిని కాపాడడమే తన దాడి ఉద్దేశమని స్పష్టం చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్నవారు అదే ధర్మానికి అండగా నిలబడినవారు కావడం ఇక్కడ గమనించవలసిన విషయం. తాను కూడా దళితుడనేనని 71 సంవత్సరాల రాకేశ్ కిశోర్ ప్రకటించారు. దళిత కోణానికి ఎక్కువ ప్రాధాన్యం లభించకుండా చూడడానికి ఈ దాడి చేయించినవారు అందుకు దళితుడినే ఉపయోగించారని భావించవచ్చు.

ఈ వివాదం నేపథ్యంలోకి వెళ్తే– ఖజురహోలో ముఖం తొలగించిన దేవతామూర్తి విగ్రహం తాను ఇష్టంగా ఆరాధించే విష్ణువు విగ్రహమనీ, దానిని పూర్వస్థితికి తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలనీ కోరుతూ రాకేశ్ దలాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో దావా వేశారు. ఈ విగ్రహం మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సముదాయంలోని జవారి ఆలయంలో ఉన్నది. ఖజురహో ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ – యునెస్కో పరిధిలోనిది. మొగలాయిాల కాలంలో దెబ్బతిన్నదని చెబుతున్న ఈ విగ్రహం శతాబ్దాలుగా భారత పురా సర్వే సంస్థ నిరాదరణకు గురి అవుతున్నదని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. తమ ఇష్టదైవం పరిపూర్ణ విగ్రహాన్ని ఆరాధించడానికి భక్తులకు గల ప్రాథమిక హక్కును ఇది ఉల్లంఘిస్తున్నదని అన్నారు. దేశ పౌరులకు ఆరాధనా స్వేచ్ఛను హామీ ఇస్తున్న రాజ్యాంగం 25వ అధికరణ కింద జనహిత వ్యాజ్యాన్ని పిటిషనర్ దాఖలు చేశారు.

దీనికి సమాధానంగా 'ముఖం కోల్పోయిన పురాతన విగ్రహాన్ని అలాగే ఉంచవలసిన బాధ్యత తమపై ఉన్నదనీ, దాని స్థానంలో కొత్త దానిని చేర్చడం పురా సంపద పరిరక్షణ నియమాలనూ, ఆ మేరకు గల అంతర్జాతీయ వారసత్వ నిబంధనలనూ ఉల్లంఘించడమే అవుతుంద'నీ ఏఎస్ఐ స్పష్టం చేసింది. జస్టిస్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం ఇదే విషయాన్ని విశదీకరించి పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని ప్రజాప్రయోజన వ్యాజ్యం అనడానికి బదులు ప్రచార ప్రయోజన వ్యాజ్యం అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'మీరు గాఢమైన విష్ణుభక్తుడినని చెప్పుకుంటున్నారు కాబట్టి విగ్రహ పునరుద్ధరణకు ఆయన్నే ప్రార్థించండి' అని విచారణ సమయంలో పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారని తెలిసింది. "సనాతన ధర్మాన్ని అవహేళన చేయడాన్ని సహించబోము" అని లాయర్ రాకేశ్ కిశోర్ బూటు విసురుతూ అరిచారు.

తనపై దాడి సమయంలో గవాయ్ మెచ్చుకోదగిన ప్రశాంతతను, పరిణతిని ప్రదర్శించారు. ఆయన తలచుకుంటే రాకేశ్ కిశోర్ అరెస్టుకు ఆదేశించి ఉండవచ్చు, ఆగ్రహోదగ్రులు కావొచ్చు. కాని కోపం తెచ్చుకోలేదు. తన పని తాను చేసుకుంటూ పోయారు. పైపెచ్చు "ఇటువంటి ఘటనలను పట్టించుకోవద్దు, మేమూ పట్టించుకోవడం లేదు, ఇటువంటివి నన్ను ప్రభావితం చేయజాలవు" అన్నారు. దాడి చేసిన వ్యక్తిపై ఎటువంటి చర్యా తీసుకోవద్దని కోర్టును ఆదేశించారు. అప్పటికీ పిటిషనర్ ఆధ్యాత్మిక విశ్వాసాలను, దైవ భక్తిని సీజేఐ అవహేళన చేశారనీ భక్తుల మనోభావాలను గాయపరిచారనీ ఆరోపించేవారు ఉంటారు. అత్యున్నత న్యాయస్థానం దేశ సెక్యులర్ మనుగడకు అభయమిచ్చే రాజ్యాంగానికి రక్షణ కోట. దేశంలోని ప్రార్థనాలయాలు స్వాతంత్ర్యం వచ్చిన నాటికి ఏ స్థితిలో ఉన్నాయో వాటిని అలాగే కొనసాగనివ్వాలని చెప్పుకున్న గాఢ సంకల్పానికి విరుద్ధంగా సాగుతున్న మతోన్మత్తత సమాజాన్ని విభజించి ఎంత అల్లకల్లోలాన్ని సృష్టిస్తున్నదో సీజేఐకి తెలుసు. అటువంటి మరో విపత్తు తలెత్తరాదన్న జాగరూకతతోనే పిటిషనర్‌ను నిరుత్సాహపరిచే వ్యాఖ్యలను ఆయన చేశారని బోధపడుతున్నది. విగ్రహాలను చెక్కేసి వాటి రూపు రేఖలను కప్పిపుచ్చి అన్యమత విగ్రహాలుగా మార్చడం గురించి చాలా చర్చ జరిగింది. బౌద్ధ విగ్రహాలను హిందూ దేవతల విగ్రహాలుగా మార్చారనే విమర్శ కొత్తది కాదు. ప్రస్తుత కేసులో విష్ణు విగ్రహంగా పిటిషనర్ పేర్కొంటున్న విగ్రహం కూడా బుద్ధ విగ్రహం అయి ఉంటే ఆశ్చర్యపోవలసినపని లేదని కొందరు మేధావుల అభిప్రాయం.

ఈ కేసులో పిటిషనర్ తన వాదనకు మద్దతుగా పేర్కొన్న రాజ్యాంగ అధికరణ 25 గురించి చూద్దాం. ఎటువంటి విశ్వాసాన్నైనా కలిగివుండే స్వాతంత్ర్యాన్ని భారత పౌరులకు ఈ అధికరణ ఇస్తున్నది. అలాగే శాంతిభద్రతలకు భంగం వాటిల్లని రీతిలో తన మతాన్ని అవలంబించే, దానిని ప్రచారం చేసుకునే స్వేచ్ఛనూ ప్రసాదిస్తున్నది. భారత రాజ్యాంగం 49వ అధికరణ జాతీయ ప్రాధాన్యం గల విగ్రహాలు, కళాఖండాలు, స్థలాలు మున్నగువాటిని కాపాడే బాధ్యతను ప్రభుత్వంపై ఉంచుతున్నది. తవ్వకాల్లో, ఇతరత్రా లభించిన విగ్రహాలను దొరికినవాటిని దొరికినట్టు భద్రపరచవలసిన బాధ్యత ఇందులో ఇమిడి ఉంది. వాటికి ఎటువంటి మార్పులు చేసినా సీజేఐ అన్నట్టు దానివల్ల వాటి సాధికారత దెబ్బతింటుంది. ఇది ఆర్టికల్ 49కి విరుద్ధం.

సర్వమత సమానత్వాన్ని కాంక్షించే రాజ్యాంగాన్ని విఫలం చేయించడానికి బీజేపీ పడుతున్న తాపత్రయం తెలిసిందే. సనాతనం కుల వ్యవస్థను పెంచి పోషించిందనీ, మెజారిటీ ప్రజలను శారీరక శ్రమకు పరిమితం చేసి, వారిని, స్త్రీలను విద్యకు, జ్ఞానానికి దూరంగా ఉంచిందనీ సామాజిక న్యాయవాదులు స్పష్టం చేస్తుండగా, సనాతనవాదులు అది ఎలా అబద్ధమో చెప్పలేకపోతున్నారు. కులవివక్ష, స్త్రీలపై అణచివేత అంతరించి దేశం ముందుకు పోవాలంటే సనాతనం వెనుకడుగు వేయాలి. దానిని కాపాడుకోవలసిన అవసరమేమిటో సనాతనవాదులు చెప్పలేకపోతున్నారు. దానికి బదులు ప్రగతివాదులపై దాడులకు సమకడుతున్నారు.

జస్టిస్ గవాయ్ ఇటీవల వియత్నాంలో ఒక సభలో మాట్లాడుతూ, కింది కులంలో పుట్టిన తాను రాజ్యాంగం వల్లనే సమానత్వాన్ని చవి చూసి పైకి వచ్చానని చెప్పుకున్నారు. ఇంత కాలానికి సనాతనాన్ని పునరుద్ధరించాలని కోరే శక్తులది పైచేయి అయింది. కింది కులాలకు అందిన ఈ సౌభాగ్యాన్ని వారికి దూరం చేసి దానిని నిర్మూలించాలని అవి చూస్తున్నాయి. సామాజిక దోపిడీని స్థిరపరచిన సంప్రదాయాన్ని, సనాతనాన్ని కనుమరుగు చేయడానికి అవసరమైన సాంస్కృతిక విప్లవం మన దేశంలో చోటుచేసుకోకపోవడమే ఇందుకు ముఖ్య కారణం. చైనాలో మావో తెచ్చిన సాంస్కృతిక విప్లవాన్ని ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా అది తీసుకొచ్చిన సామాజిక చైతన్యాన్ని గుర్తించకుండా ఉండలేం. అది చైనా సమాజంలోని సంప్రదాయ సామాజిక శ్రేణులను, హెచ్చు తగ్గులను తొలగించింది. శతాబ్దాలుగా ఊడలు తన్నుకున్న ఫ్యూడల్ ఆధిపత్య వర్గాల కాడిని కిందికి దించి, వారికి ప్రశ్నించడం నేర్పి గ్రామీణుల చేతి ఆయుధమైంది. అంతవరకు ఉన్నతవర్గాల గుప్పెట్లోగల విద్య, జ్ఞానం ప్రజాపరం అయ్యేలా చేసింది. హేతువుకు, శాస్త్రీయ విద్యకు ప్రాణం పోసింది. మన దేశంలో కూడా అటువంటిది రెక్క విప్పుకోవాలి. సనాతన వాదుల ఉక్కు కౌగిట్లో రాజ్యాంగనీతి విలవిలలాడుతున్నది. దీని ఫలితమే సీజేఐపై బూటు దాడి.

## అక్టోబర్ 18న తెలంగాణ బంద్ సక్సెస్ చేయండి..

మొదటిపేజీ తరువాయి

సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో బీసీ జేఏసీకి మద్దతు ఇచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌కృష్ణయ్య మాట్లాడుతూ.. ఏ పార్టీలతో జేఏసీకి సంబంధం లేదు.. బీసీల బాగుకోసం కొట్లాడుతున్నాం.. ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో పోరాటం చేస్తే కొంత న్యాయం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఉద్యమం కొనసాగుతుందన్నారు.

ఎక్కువ మంది పేదలు బీసీల్లోనే ఉన్నారు.. వారి బాగుకోసమే ఉద్యమం కొనసాగుతోంది. బీసీలంటే చిన్నచూపు చూస్తున్నారు. 70యేళ్లుగా అన్యాయం, అవమానం జరుగుతూనే ఉంది.. బీసీలకు అన్యాయం జరిగితే భూకంపం సృష్టిస్తామన్నారు. రెడ్డి జాగృతి పోరాటం చేయాలి.. కానీ న్యాయంగా ఉండాన్నారు ఆర్ కృష్ణయ్య.

జనాభా ప్రకారమే హక్కులుండాలి.. అక్టోబర్ 18న బంద్ కు ఎమర్జెన్సీ సిరీస్ తప్పా అందరూ బంద్ కు సపోర్టు చేస్తున్నారు. బంద్ శాంతియుతంగా నిర్వహించాలి. రాజ్యాధికారం వచ్చే వరకు బీసీ పోరాటం ఆగదన్నారు ఆర్‌కృష్ణయ్య.

బీసీ జేఏసీ సభ్యులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏ కోర్టు మాకు న్యాయం చేయడంలేదు.. కోర్టుపై మాకు నమ్మకంలేదు.. మోదీ, రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటే చాయ్ తాగినంత సమయంలో పరిష్కారం దొరుకుతుంది. కానీ వారు అలా చేయడం లేదు. అందరూ న్యాయం చేస్తామంటున్నారు కానీ అది ఎక్కడా కనిపించడం లేదు. నేతి బీరకాయ చందంగా మారింది బీసీల పరిస్థిది..బీసీలంటే ఏంటో చూపిస్తాం.. గ్రామాల్లో ఇప్పటికే బీసీ ఉద్యమం ఉపందుకుంటుంది. జేఏసీకి మంచి మద్దతు లభిస్తోందన్నారు జాజుల శ్రీనివాస్.

మరోవైపు బీసీ ఉద్యమానికి జర్నలిస్టుల తమ కలాన్ని ఆయుధాలుగా మార్చాలని కోరారు బీసీ జేఏసీ సభ్యులు దాసు సురేష్. మీడియా సంస్థలకు మూల స్తంభాలు బీసీలే.. బీసీల ఆత్మగౌరవ పోరాటానికి అండగా నిలవాలని – మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. అక్టోబర్18న జరిగే బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

## నా సమస్య పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు: మంత్రి కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ , ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. " నా సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా" అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది.

# అబూఝ్‌మాడ్..

## మావోల కంచుకోట కూలిన వేళ!

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను రూపుమాపే లక్ష్యంతో కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ పరిణామాలతో ఇటీవల కాలంలో పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఈ క్రమంలోనే ఛత్తీస్‌గఢ్‌లోని అబూఝ్‌మాఢ్‌తోపాటు ఉత్తర బస్తర్‌ను మావోయిస్టు రహిత ప్రాంతంగా కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. దట్టమైన అడవులు, కొండలతో నిండిన అబూఝ్‌మాఢ్ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోట. ఇన్‌ఫార్మర్ల నెపంతో అమాయక పౌరులపై దాడులు, రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకోవడం వంటివి సర్వసాధారణంగా జరిగేవి. స్థానికంగా ఎన్నికల నిర్వహణ సైతం సవాల్‌గా ఉండేది.

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పుర్, దంతెవాడ, బీజాపుర్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర గడ్చిరోలిలోని కొన్ని ప్రాంతాలు అబూఝ్‌మాఢ్ కిందికి వస్తాయి. అబూఝ్ అంటే 'అర్థం చేసుకోలేనిది'.. మాఢ్ అంటే 'కొండ'. ఎత్తయిన కొండలు, లోయలు, దట్టమైన అడవులతో కూడిన ఈ ప్రాంతాన్ని ఊహకందని కొండలుగా పిలుస్తారు. ఇక్కడ దాదాపు 220కు పైగా గ్రామాలున్నాయి. మురియా, గోండ్, అబూఝ్‌మాఢియా, హల్బా వంటి గిరిజన తెగలకు చెందినవారు ఇక్కడ నివసిస్తుంటారు. విముక్తి జోన్‌గా పిలిచే ఈ ప్రాంతంలోకి కొన్నేళ్ల క్రితం వరకు బయటి వ్యక్తులు ప్రవేశించకుండా ఆంక్షలు ఉండేవి. అయితే.. 2009లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఎత్తివేసింది.

2011 జనాభా లెక్కల ప్రకారం అబూఝ్‌మాఢ్ ప్రాంతంలో 40 వేల జనాభా ఉంది. ఇక్కడ దాదాపు 90 శాతం ఏరియాలో రెవెన్యూ సర్వేనే నిర్వహించలేదట. స్థానిక పాఠశాలలన్నింటినీ మావోయిస్టులు గతంలో ధ్వంసం చేశారు. పాలనా విభాగాలు కూడా సరిగ్గా ఉండేవి కావు. ఇదివరకు వారానికి ఒకసారి మాత్రమే ప్రభుత్వ వైద్యుడు ఆయా గ్రామాల్లో పర్యటిస్తాడంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 4 వేల చ.కి.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో అనేక చోట్ల మొబైల్ కనెక్టివిటీ లేదు. మావోయిస్టులు తలదాచుకునేందుకు, శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు అనువైన కేంద్రంగా పేరొందింది. భద్రతాదళాలు, మావోయిస్టుల మధ్య అనేక ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

మొదట్లో ఈ ప్రాంతంలో మావోయిస్టులదే పైచేయి ఉండేది. 2010లో దంతెవాడలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. ఇదంతా గతం. ఇప్పుడు స్థానికంగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పదునైన వ్యూహాలతోపాటు డ్రోన్లు, అత్యాధునిక ఆయుధాల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి చర్యలతో భద్రతాబలగాలు అబూఝ్‌మాఢ్‌ను అష్టదిగ్బంధం చేశాయి. ఎక్కడికక్కడ ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్‌లు నిర్మించాయి. ఛత్తీస్‌గఢ్‌లో గత 22 నెలల్లో 477 మంది మావోయిస్టులు మృతి చెందగా.. వందలాది మంది అరెస్టయ్యారు. మరో రెండు వేలమందికిపైగా లొంగిపోయారు. ఇలా ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదానికి కంచుకోటగా నిలిచిన అబూఝ్‌మాఢ్‌ను మావోయిస్టు రహితంగా మార్చామని అమిత్ షా తాజాగా ప్రకటించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో మోసం.. జర భద్రం: తెలంగాణ పోలీసు శాఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసు శాఖ ప్రకటన జారీ చేసింది. వాట్సప్ గ్రూపుల్లో ఫేక్‌లింక్స్ పంపుతున్నారని.. కేంద్ర ప్రభుత్వ పథకాలంటూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఆయా పథకాలకు అర్హత చెక్ చేసుకోవాలని.. తొందరపడి ఎవరూ లింక్‌లు క్లిక్ చేయొద్దని సూచించింది. కేవలం అధికారిక వెబ్‌సైట్లు మాత్రమే వాడాలని పోలీసులు తెలిపారు. అపరిచితులు పంపించే లింక్‌లు, మెసేజ్‌లకు స్పందించవద్దని పేర్కొన్నారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ



మొదటిపేజీ తరువాయి

ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా?: సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు.

"చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు? చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది.

### ఇలాంటి వీడియోలు కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయండి

మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దు" అని సజ్జనార్ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీ పిటిషన్‌పై విచారణ ముగించిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ (%ఖు=%)దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ ముగించింది. పిటిషనర్లు చేసిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాది చెప్పినందున ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని.. ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్టు కోర్టుకు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి సంబంధంలేని 12వేలకు పైగా ఓట్లు జాబితాలో ఉన్నాయన్నారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.

ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని ఆయన కోర్టుకు తెలిపారు. అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని, ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సందర్భంలోనూ

# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలి

-గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలి
-ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలి
-మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 సిరిసిల్ల
-వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్





మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలు,నమోదు అయిన కేసులలో నేరస్థుల అరెస్టు,దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులు, స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఎస్పీ అధికారులతో సమీక్షా జరిపారు.
అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..
క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు.ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు సిబ్బంది పట్టణాలు, గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో తస్సబంధాలు కొనసాగిస్తూ గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన త్వరగా ఉన్నతాధికారులకు చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని,ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.
సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు
ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.
మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,మైనర్ డ్రైవింగ్ చేస్తూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈసమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్., సి.ఐ లు వీరప్రసాద్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,

# హుస్నాబాద్ డివిజన్ పరిధిలో బాణసంచా విక్రయదారులు తప్పకుండా అనుమతి తీసుకోవాలి

-సదానందం హుస్నాబాద్ ఏసిపి
మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాల కోసం డివిజనల్ స్థాయిలో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వచేసిన, దుకాణాలను నెలకొల్పిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం -1884 మరియు రూల్స్-1933 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండాటపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో వివాదాస్పద స్థలాలలో ప్రజలు నివసించే ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండ సంబంధిత అధికారులు తహసీల్దార్, ఫైర్ విభాగం మరియు పోలీసుశాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు బాణసంచ విక్రయాలను తగు జాగ్రత్తలు తీసుకొంటూ జరుపుకోవాలనితెలిపారు.పర్మిషన్ లేకుండా నిబంధనలు పాటించకుండా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై



చట్ట ప్రకారం కేసులు నమోదు

# అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

-ముస్తాబాద్ పట్టణంలో బీసీ జేఏసీ సమావేశం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 ముస్తాబాద్





తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18వ తేదీన తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని అందరిని కోరడం జరిగింది. బీసీ బందుకు మద్దత్తు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేందు అన్ని పార్టీల వారు సహకరించాలని కోరడం జరిగింది. దయచేసి మండలంలోని అన్ని గ్రామాలలోని వర్తక, వాణిజ్య, వ్యాపారులు, విద్యాసంస్థల వారు, పెట్రోల్ బంకుల వారు ఈ బందుకు సహకరించాలని కోరడం జరిగింది. అలాగే త్వరలో ముస్తాబాద్ మండలంలో అన్ని బిసి కుల సంఘాలను, రాజకీయ పార్టీల నాయకులను, బిసి సంఘాల నాయకులను, పత్రికా మిత్రులను సమన్వయం చేసుకొని మండల స్థాయిలో ఒక పెద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల బీసీ జేఏసీని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కొండ యాదగిరి గౌడ్, బీసీ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ జెల్ల వెంకటస్వామి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన జాతీయ కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, బీసీ జేఏసీ నాయకులు గజ్జల రాజు, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, తోట ధర్మేందర్, కోల కృష్ణ, గూడూరి భరత్, గీస బిక్షపతి, జిల్లెల్ల మల్లేష్, మిడిదొడ్డి భాను, పల్లె సత్యం, యాగండ్ల మల్లేష్, వరి వెంకటేష్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, గీస శంకర్ కామిటికారి పద్మ, బీసీ సంఘాల మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, పుల్లూరి శ్రీనివాస్ వివిధ సంఘాల అధ్యక్షులు పిట్ల విట్టల్, శీలం సుధాకర్, పుల్లూరి రవి, బాలమల్లు, బాలెల్లు, సత్తయ్య, బద్ద వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరికీ వెంటనే యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలి

-కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ
మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 హైదరాబాద్



రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసా గుతూ బోధన , అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలను అనేక సంవత్సరాల నుండి నిర్వర్తిస్తున్న అధ్యాపకులందరికీ వెంటనే యూజీసీ పే స్కేల్స్ ను అమలు చేయాలని విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారంర ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కోఆర్డినేషన్ కమిటీ నాయకులు డాక్టర్ ఈ . ఉపేం దర్, డాక్టర్ సనత్, డాక్టర్ . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ గత 5 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్ అధ్యాపకు లంద రికీ యూజీసీ వేతనాలను వెంటనే వర్తింప జేయాలని ఆదేశించినా ఇప్పటివరకు అధికారులు అమలు చేయకపో వడం శోచనీయమని వాపోయారు. అనేక సంవ త్సరాలుగా యూజీసీ నిబంధనలకు లోబడి అన్ని అర్హతలు కలిగి ఉండి విద్యా బోధన సాగిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాప కులకు యూజీసీ వేతనాలు వర్తింపచేయకుండా విశ్వవిద్యాలయాల్లో నియా మక ప్రక్రియ ప్రారంభిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమకు ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ వేతనాలు అమలు చేసి న తర్వాత మాత్రమే విశ్వవిద్యాలయాల్లో నియామక ప్రక్రియ చేపట్టాలని వారు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల నమ్మకం విశ్వాసం , న్యాయం చేయాలనే సానుకూల దృక్పథం ఉన్నప్పటికీ అధికారులు తప్పుడు సంకేతాలను పంపించి కావాలని సమస్య పరిష్కారం కాకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల అందరికీ ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ వేతనాలను అమలు చేసే వరకు ఉద్యమ కార్యాచరణ నుండి నిష్క్రమించేది లేదని వారు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మారెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ అరుణ్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రమేష్, డాక్టర్ రామలింగం, డాక్టర్ లింగం, డాక్టర్ పోతు తిరుపతి, డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# టీజిఎస్ ఆర్టిసి ఎండి ని కలిసిన బహుజన కార్మిక యూనియన్ ప్రతినిధులు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 హైదరాబాద్

మర్యాదపూర్వకంగా టీజిఎస్ ఆర్టిసి ఎండి ని బహుజన కార్మిక యూనియన్ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా ఆర్టీసీలు ప్రభుత్వంలో విలీనం, ట్రేడ్ యూనియన్, ఉద్యోగ భద్రత, రెగ్యులర్ ప్రతిపాదన, ఎరియర్స్, పేస్కేల్ వంటి ప్రతిపాదనలు ఆర్టీసీ ఎండి ముందు ఉంచామని, దీనికిగాను ఆర్టీసీ ఎండి సానుకూలంగా ప్రతిస్పందించారని బహుజన కార్మిక యూనియన్ నాయకులు తెలిపారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస పార్టీ మండల అధ్యక్షులు హమీద్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 గంభీరావుపేటం మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ కు చెందిన శివంది దేవయ్య అత్త ఇ మద్యలో అకాల మరణం చెందగా దేవయ్య కుటుంబాన్ని హమీద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారిని ఓదార్చారు,ఇ సందర్భంగా హమీద్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లొ ప్రతిఒక్కరిని కడుపులో పెట్టుకొని కపాడుకుంటుది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సమస్యలైనా పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.దేవయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ట్రాక్టర్ యూనియన్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధ్యానాన్ని రైస్ మిల్లులకు తరలించడానికి ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలని ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్ కోరారు గంభీరావుపేట మండల కేంద్రంలో తహసిల్దార్ మారతి రెడ్డికి వినతి పత్రం అందజేసిన ట్రాక్టర్ యూనియన్ ఓనర్లు అశోక్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ట్రాక్టర్లకు వరి ధాన్యాన్ని రవాణా చేయడానికి అనుమతిస్తే ట్రాక్టర్ యజమానులకు లబ్ధి చేకూరాల ఉండాలని తెలిపారు.

# రాష్ట్ర బంద్ కు ఓయూ జేఏసీ పూర్తి మద్దతు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 హైదరాబాద్



ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు ఉస్మానియా యూనివర్సిటీ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మరియు ఓయూ జేఏసీ తరఫున పూర్తి మద్దతు ప్రకటించి గురువారం రోజు ఎంపీ ఆర్ కృష్ణయ్య ని కలిసి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బందులో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఇది మన భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం జరుగుతున్న బంద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మలిదశ మరియు ఓయూ జేఏసీ నాయకులు బాలకృష్ణ నేత, రాజునేత, మణికంఠ, రాంబాబు, రాము, జగన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో మాస్టర్ బొబ్బిలి రెడ్డి నీ సన్మానించి మాజీ మేయర్ అమర్ సింగ్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చేతుల మీదుగా సన్మానం అందుకొన్న తైక్వాండో మాస్టర్ బొబ్బిలి రెడ్డి. ఈ నేల పాండిచ్చేరిలో జరిగిన గౌరవ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమం లో మార్షల్ ఆర్ట్స్ విభాగం లో గౌరవ డాక్టరేట్ అందుకున్న మాస్టర్ బొబ్బిలి రెడ్డి ని వారు కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ కాలం పిల్లలకి కరాటే వంటి క్రీడలు ఎంతో అవసరం అని, అలాగే మన బుద్ధనగర్ సాయిబాబా టెంపుల్ గ్రౌండ్ లో ఎన్నో సంవత్సరాలుగా కరాటే నేర్చుకుంటున్న పిల్లలకి మరియు మాస్టర్ బొబ్బిలి రెడ్డి కి నా పూర్తి ప్రోత్సాహం, సహకారం ఉంటుంది అని పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ తేలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 13 సిద్దిపేట



అప్పలయ చెరువు గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కొరబోయిన రవిలి సహకారంతో అధ్య కంటి హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.వైద్య శిభిరానికి 73 మంది హాజరు కాగా 9మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించిన వైద్యులు 5మందికి ఆపరేషన్ చేస్తామని తెలియజేయడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు కొరబోయిన రవి కి,ఉపాధ్యాయ బృందానికి మరియు సహకరించిన గ్రామ యువతకు,గ్రామ పెద్దలందరికి పేరుపేరునా డాక్టర్ .మాధవి, డాక్టర్. బాలకిషన్ ,కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పల్ల రాజేశ్వర్ రెడ్డి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 16**
**జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ జిల్లా తరిగొప్పులు మరియు నర్మెట్ట మండలాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.
తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నగరం గ్రామంలో, అలాగే నర్మెట్ట మండలంలోని హనుమంతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయం చేసుకునేలా ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేయాలి అని సూచించారు.

# మొక్కలు నాటిన కోర్యోగ్రాఫర్, బిగ్ బాస్ 9 కాంటెస్టెంట్ శ్రేష్టి వర్మ

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 16**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



శ్రేష్టి వర్మ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో మొక్కను నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి భాధ్యత అన్నారు. రేపటి తరాల గురించి ఆలోచించి ప్రకృతి బావుండాలి మంచి ఆక్సీజన్ రావాలని మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ అభిమానులు అందరూ మొక్కను నాటి ఫోటో పంపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, జమ్మికుంట కౌన్సిలర్ మొలుగు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

**-వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం**
**-రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామని ఏఐసీసీ పరీక్షకురాలు జ్యోతి రౌథెలే తెలిపారు.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 సిద్దిపేట్**
**టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్**



సిద్దిపేట లో చంద్రమౌళి గార్డెన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎన్నికకు కార్యకర్తల అభిప్రాయాల స్వీకరణ కార్యక్రమంలో ఏఐసీసీ పరీక్షకురాలు జ్యోతి రౌథెలే, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుపోయే నాయకుడిని కార్యకర్తల, నాయకుల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్షుని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. స్వేచ్ఛగా కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.బైట్ ఏఐసీసీ పరీక్షకురాలు జ్యోతి రౌథెలే

# అక్రమంగా రవాణా చేసిన ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



తేదీ:16/10/2025 రోజున ఉదయం 06:30 గంటల సమయంలో మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పాతెం చందు నందం ఏజీ .32 ఇయర్స్ అను అతడు పాథెం నందం మల్లయ్య 60 ఇయర్స్ క్యాస్ట్ మున్నూరు కాపు అను వారు మల్లారెడ్డిపేట వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్లో ఇసుక నింపుకొని మల్లారెడ్డిపేట గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా పెట్రోలింగ్ వారు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా, ఇసుక ట్రాక్టర్ ని ( సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తులైన ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ లు అయినా పాతం చందు మరియు నందం లను రిమాండ్ కు తరలించామని గంభీరావుపేట ఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు

# మహిళల వ్యక్తిత్వాన్ని దిగజార్చే విధానాల పై ఐక్యంగా పోరాడుదాం

**-ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 హైదరాబాద్**



మహిళల వ్యక్తిత్వాన్ని దిగజార్చే విధానాల పై ఐక్యంగా పోరాడుదామని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే సూచించారు.ఐద్వా 14 వ జాతీయ మహాసభల సందర్భంగా గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుగ్గవీటి సరళ, అధ్యక్షతన మనువాదం - మహిళల హక్కుల ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మరియం ధావలే హాజరై మాట్లాడారు. అశాస్త్రీయమైన మనువాదం మనిషి పుట్టుకను కులాలవారిగా విభజించి అశాస్త్రీయంగా చూపిస్తుంది, జీవక్షణపరిణామం నుండి జరిగే ప్రక్రియను వక్రీకరిస్తూ విరివింగా ప్రచారం చేస్తుందనీ, మహిళలను ఇంటికే పరిమితం చేసేందుకు మనువాద విషబీజాన్నీ మహిళల మెదళ్ళలో దొంగబాబాలు, స్వాముల పండుగల పేరుతో నింపుతున్నారన్నారు. మహిళా వ్యక్తిత్వాన్ని ఎదగనీయక పోవడమేకాక, అవ్యక్తిత్వంపై దాడులకు పాల్పడుతున్నారనీ చెప్పారు. ప్రశ్న నుండి అభివృద్ధి అనేది జరుగుతుంది. అలా ప్రశ్నించడం ద్వారానే మహిళలు హక్కులు సాధించుకున్నారు. మహిళా విద్యకోసం, మనువాదానికి వ్యతిరేకంగా, సావిత్రి భాయ్పూలే, ఫాతీమాషేక్ కుల, మతాల కతీతంగా సాంఘీక దురాచారాలాపై 200 సంవస్తరాల క్రితమే పోడారారనీ, మత కట్టు బాట్లను చేధించి హక్కులు సాధించారనీ అన్నారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో వీరవనితలు పోరాడి వెట్టిచాకిరీని మట్టుబెట్టి, నేటి మహిళలకు స్పూర్తిగా నిలిచారన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు టి. జ్యోతి లు మాట్లాడుతూ మహిళలను కించపరస్తూ సిబిఎస్సి సిలబస్లో పాఠ్యాంశాలు చేర్చారనీ, గాడిదలకైనా విరామం ఇవ్వవచ్చు కానీ మహిళలకు విరమం ఇవ్వకూడదు అని, మహిళలు ఉద్యోగాలు చేయడం వల్లనే నిరుద్యోగ సమస్య ఏర్పడిందని, పిల్లల మెదళ్ళలో విషబీజాలు వేస్తున్నారని తెలంగాణా సాయుధ పోరాట వీరులైన ఆరుట్ల కమాలాదేవి, మల్లుస్వరాజ్యం, వీరనారి ఐలమ్మ స్పూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా హక్కులపై మహిళలను చైతన్యం చేసేందుకు రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాలలో విస్తారంగా సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సు కు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణజ్యోతి, సహాయ కార్యదర్శులు కె. ఎన్ అశలత, పి.శశికళ, ఎమ్. వినోధ, బండి పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్. జ్యోతి, ఎమ్ఎ షబానాబేగం బి. అనూరాధ, రాష్ట్ర వ్యాపిత ఐద్వా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వమే రైతులకు అండగా ఉంటుందని

**-రైతులకు మద్దతు ధరలు పెంచడం ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16**
**జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలంలో వెంకిర్యాల, గాను పహాడ్, ఎర్ర గొల్ల పహాడ్, ఎర్రకుంటతండా, వడ్లకొండ పెద్ద పహాడ్ గ్రామాలలో పిఎసిఎస్ మరియు ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ ,చిటకోడూరు పిఎసిఎస్ చైర్మన్ లు నిమ్మతి మహేందర్ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, పర్ష సిద్దేశ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి,ఏటీఎం శంకరయ్య,సీఈఓ రామ్మోహన్, భాస్కర్ రెడ్డి,ఏ ఈ ఓ ప్రవళిక, అనిల్,కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, శివరాత్రి కుమార్,జనార్ధన్ రెడ్డి, మిద్దెపక సిద్ధులు,ప్రభాకర్, గాజే అనిల్,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, ముక్కెర యాదగిరి,జడల మల్లేష్, దండెబోయిన ధర్మేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్,రాజు, అరవింద్ , శ్రీను మరియు వివిధ గ్రామాల నాయకులు,రైతులుతదితరులు పాల్గొన్నారు.

# బిగ్ బాస్ రియాలిటీ షోపై బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 ప్రతినిధి**

ఇంటర్నెట్ డెస్క్, అక్టోబర్ 16: తెలుగు బిగ్ బాస్ రియాలిటీ షోపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అశ్లీలాన్ని ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ సిద్దపేటకు చెందిన యువకులు కమ్మరి శ్రీనివాస్, బి. రవీందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.
గత కొద్ది రోజుల క్రితం కన్నడ బిగ్ బాస్ షో సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అయింది. కన్నడ హీరో కిచ్చా సుదీప్‌ఈ హెూస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ షో స్టూడియోను అధికారులు సీజ్ చేశారు కార్యక్రమం జరుగుతున్న బిడదిలోని అమ్యూజ్ మెంట్ పార్క్ జూలీవుడ్ స్టూడియో నుంచి రోజు 2.5 లక్షల లీటర్ల శుద్ధి చేయని నీరు బయటకు వస్తుందని ఆరోపణలు వచ్చాయి. దీనిపై చర్యలు తీసుకున్న కాలుష్య నియంత్రణ మండలి బిగ్ బాస్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులను షో నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో ఎమ్మార్వో తేజస్విని అధికారులతో కలిసి బయట నుంచి తాళాలు వేశారు. దీంతో బిగ్ బాస్ షో షూటింగ్ నిలిచిపోయింది. ఈ రియాల్టీ షోలో పాల్గొన్న 17 మంది పోటీదారులను ఈగిల్టన్ రిసార్ట్ లో ఉంచారు. ఆ తర్వాత షో పునః ప్రారంభం అయ్యింది..

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**మేకార్తి దినపత్రిక**
**గంభీరావుపేట మండల**
**రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ అన్నారు. గురువారం రోజున మండలంలోని సముద్ర లింగాపూర్, గజ సింగవరం, గోరంటాల, మల్లు పల్లె, జగదాంబ తండా, దమ్మన్నపేట, గంభీరావుపేట, నర్మల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ విజయ, ఎమ్మార్వో మారుతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, రైతులకు సబ్సిడీ కింద ఎరువులు, విత్తనాలను అందించి ఆదుకుంటుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించామని చెప్పారు. భూభారతి పథకం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవు తాయన్నారు. పేదలు సన్న బువ్వ తినాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రతి పేదవాడికి 6 కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని వివరించారు.
మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట నమ్ముకుని గిట్టుబాటు పొందాలని సూచించారు. దళారులకు అమ్మితే తూకంలో మోసం, ధరల్లో వ్యత్యాసంచేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, డైరెక్టర్ కోటలింగం, రైతులు కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన విద్యార్థులు

**-విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**-ఎస్హెచ్ఓ రాజు నాయక్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 16 ప్రతినిధి హైదరాబాద్**



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చిక్కడపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి రాజు నాయక్ సూచించారు. గురువారం చిక్కడపల్లి వివేక్ నగర్ లోని ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థినులు ఉపాధ్యాయులు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. రాజు నాయక్ వారి ని సాదరంగా ఆహ్వానించి పోలీస్ స్టేషన్ లో జరిగే ప్రతి వర్టికల్ గురించి కంప్లైంట్ రిసీవ్ చేసుకున్న దగ్గర నుంచి చార్జ్ షీట్ వరకు ఏ విధంగా వెళ్తుందో వారికి క్షుణ్ణంగా వివరించారు.100 డయల్, క్రైమ్, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ లో ఫంక్షనింగ్ లో ఉన్నటువంటి అన్ని వర్టికల్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎటువంటి చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. దీనిపై విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఇన్స్పెక్టర్ రాజునాయక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, అడ్మిన్ ఎస్ఐ అభిలాష్, ఎస్ఐ మౌనిక తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

మేకార్తి దినపత్రిక
ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల సగటు మహిళలకు మేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు నెలకు కనీసం వెయ్యి రూపాయల మేరకు బస్ చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మందులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం అందజేస్తున్నామన్నారు. నిమ్స్



ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడుతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నోముల అనిల్ గౌడ్, గోదారి తిరుపతి, జేజేల సంపత్, పోతుగంటి శ్రీనివాస్, మేడి అంజయ్య, బానుక సంపత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

**- పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్న హైకోర్టు,సుప్రీంకోర్టు తీర్పుతో లోకల్ ఎలక్షన్స్ ఉంటాయో..ఉండవో ననే అయోమయ స్థితి**
**- గ్రామాలకు గడ్డుకాలం..గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితులను తెచ్చిపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం....**
**- కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు...**
**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

మేకార్తి దినపత్రిక
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి



ఎదురవుతోందన్నారు.గ్రామస్థాయిలోని లదొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం..జీవోలు ఇచ్చేసి.. ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసికూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి..కోర్టుల ద్వారా ఓకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుంది..? రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయనిపుణులు చెబుతున్నారని , హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే , ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

# ప్రయోగాల రచన నిపుణుల సరసన

**- జిల్లాకు గౌరవం తెచ్చిన ఉపాధ్యాయుడు బి. ఓదెలు కుమార్**

మేకార్తి దినపత్రిక
విద్యార్థుల్లో నిషిత పరిశీలన, శాస్త్రీయ దృక్పథం, అవగాహన పెంపొందించడంలో ప్రయోగ పాఠాలు కీలకం. ఈ నేపథ్యంతో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రయోగ పాఠాలను తప్పనిసరిగా అమలు చేసేందుకు అవసరమైన పరికరాలను అందించింది.వాటిని సమర్థంగా వినియోగించుకునేలా ఎస్సీఈఆర్టీ ప్రత్యేకంగా'అన్వేషిక ప్రయోగదర్శిని' (ల్యాబ్ మాన్యువల్)ను రూపొందించింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, గణితశాస్త్రం వంటి విభాగాలకు అనుగుణంగా రూపొందించిన ఈ పుస్తకాలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయి.ఈ పుస్తక రచనలో రాష్ట్రం నలుమూలల నుండి 32 మంది సబ్జెక్ట్ నిపుణులు పాల్గొన్నారు. వారిలో మన జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందుర్తిలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి. ఓదెలు కుమార్ భాగస్వామ్యమయ్యారు.

**సులభ పద్ధతులు శాస్త్రీయ దృక్పథం పెంపు**

విద్యార్థులు, ఉపాధ్యాయులు సులభంగా అర్థం చేసుకునే విధంగా ఈ పుస్తకాలు రూపొందించబడ్డాయి. 6వ తరగతి పాఠ్యాంశాల ఆధారంగా ప్రయోగకృతులను రూపొందించాము. ఇందులోని అంశాలు ఆచరణాత్మకంగా ఉండి, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, ఆసక్తి, అన్వేషణ తత్వాన్ని పెంపొందిస్తాయి అని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి. ఓదెలు కుమార్ (ఇందుర్తి చిగురుమామిడి) తెలిపారు.



## నందిగామ పట్టణం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ GST సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు

మేకార్తి దినపత్రిక
నందిగామ పట్టణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ GST సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని ఎంజి ప్యాలెస్ అనంతరం పల్లగిరి కొండపై జీఎస్టీ 2.0 సంస్కరణ ద్వారా రాష్ట్ర పర్యాటక ఆతిధ్య రంగాల్లో అభివృద్ధి మార్గము పై అవగాహన ర్యాలీ నిర్వహించారు
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ బాలకృష్ణ కమిషనర్ జి లోవరాజు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ రంగారావు ఇంజనీరింగ్ కార్యదర్శులు శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు

మేకార్తి దినపత్రిక
వేతనాలు అందక పస్తులు ఉంటున్న ఉద్యోగుల కుటుంబాలు ఉద్యోగులపై కనికరం చూపుని ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలి మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి డిమాండ్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పెండింగ్లో



ఉన్న 2 నెలల వేతనాలు విడుదల చేయాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డి ఎం ఎం హెచ్ వో కార్యాలయంలో ఏవో శ్రీవారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, రాజు కే,సదానందం నాయకులు విజయ్ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి సెంటర్లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

మేకార్తి దినపత్రిక
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు సముద్రాలింగాపూర్. గజసింగవరం దమ్మన్నపేట. గంభీరావుపేట నర్మాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ. తాసిల్దార్ మారుతి రెడ్డి కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులు మ్యాచర్ వచ్చేటట్లు చూసుకొని తాలు పొల్లు లేకుండా చూసుకోవాలని కటింగ్ లేకుండా మద్దతు ధర పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి. తాసిల్దార్ సురేష్. ఏపిఎం దేవరాజ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ కోటలింగం. కాంగ్రెస్ నాయకులు రైతులు హామాలీలు మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## అతి పెద్ద రెండవ పిరమిడ్ నవనాథ సిద్ధేశ్వర పిరమిడ్





మేకార్తి దినపత్రిక
సుప్రసిద్ధ దేవస్థానం సిద్దుల గుట్ట ఆర్మూర్ వద్ద నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో 108 రోజులు 108 గ్రామాలు ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు ఒక గ్రామం నుండి ఆ గ్రామానికి చెందిన ధ్యాన బంధువులు విచ్చేసి సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో లోధ్యాన మందిరం 3 గంటల అఖండ ధ్యానం చేసి, కొత్తవారికి ధ్యానం గురించి శాఖాహారం గురించి అద్భుతంగా వివరించడం జరిగింది.ఈనెల 19వ తేదీ ఆదివారం రోజున 108 రోజులు 108 గ్రామాల విజయోత్సవ సంబరాలను.. పత్రీజీ ధ్యాన మహా యాగం - 4 అవగాహన సదస్సును సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందని %జూంంఎ% నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ ధ్యాన,జ్ఞాన సాంస్కృతిక కార్యక్రమాలు విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని.
ఉదయం అల్పాహారం మధ్యాహ్నం ధ్యానమృతం అందజేయడం జరుగుతుందని ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యులు మరియు సీనియర్ మాస్టర్లు పాల్గొంటారని ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాయి కృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com